క్లుప్తంగా

భూదేవి కాంప్లెక్స్‌లో దివ్యదర్శనం టోకెన్లు

– ఎస్‌ఎస్‌డీ టోకెన్ కౌంటర్ విష్ణునివాసానికి తరలింపు

తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనానికి అలిపిరి నడక మార్గంలో నడచి వెళ్లే భక్తులకు తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్ వద్ద దివ్య దర్శనం టోకెన్లు జారీ చేస్తున్నారు. ఇక్కడ టోకెన్లు పొందిన భక్తులు అలిపిరి మార్గంలో గాలిగోపురం 2083వ మెట్టు వద్ద తప్పని సరిగా స్కాన్ చేయించుకోవాల్సి ఉంటుంది. లేనిపక్షంలో స్లాటెడ్ దర్శనానికి అనుమతిం చబడరు. భూదేవి కాంప్లెక్సులో దివ్య దర్శనం టోకెన్లు పొందిన భక్తులు తప్పని సరిగా అలిపిరి నడకమార్గంలోనే తిరుమ లకు వెళ్లాలి. అలాకాకుండా మరే మార్గం ద్వారా వెళ్లినా దివ్యదర్శనం టోకెన్ ద్వారా టైమ్ స్లాట్ దర్శనం పొందలేరు. కాగా శ్రీవారి మెట్టు మార్గంలో వెళ్లే భక్తులకు యథాప్రకారం దివ్యదర్శనం టోకెన్లు 1240వ మెట్టు వద్ద ఇస్తారు. వాహనాల్లో తిరుమలకు చేరుకోవాలనుకునే భక్తులకు తిరుపతిలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా శ్రీని వాసం, రైల్వేస్టేషన్ ఎదురుగా విష్ణునివాసం రైల్వేస్టేషన్ వెనుక వైపు గోవిందరాజస్వామి సత్రాల్లో సర్వదర్శనం టైమ్ స్లాట్(ఎస్ఎ స్‌డీ) టోకెన్లు జారీ చేస్తారు.

రాష్ట్ర పండుగగా గుర్తింపు చారిత్రాత్మకం



గంగమ్మగుడిలో పూజలు చేస్తున్న రాజేంద్ర, నేతలు

తిరుపతి కల్చరల్: తిరుపతి గ్రామ దేవత శ్రీతాతయ్యగుంట గంగమ్మ గంగజాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం చారి త్రాత్మకమని వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రీజనల్ కో ఆర్డినేటర్ తలారి రాజేంద్ర తెలిపారు. తిరుపతి గంగజాతర రాష్ట్ర పండుగగా గుర్తిం పు నిర్ణయం తీసుకోవడంతో రాజేంద్ర ఆధ్వ ర్యంలో నేతలు గురువారం జీవకోన, రాజీవ్ గాంధీ కాలనీలోని గంగమ్మ గుడిలో పూజ లు నిర్వహించి కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు రెడ్డెప్ప, రమ ణమ్మ, బాలాజీ, హిమజ, సతీష్, పెద్ద సంఖ్యలో నేతలు పాల్గొన్నారు.

వృద్ధులకు లయన్స్ క్లబ్ చేయూత

తిరుపతి కల్చరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి స్మార్ట్ సిటీ అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం భవానినగ ర్‌లోని ఆదరణ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు తమ వంతు చేయూత అందించారు. వృద్ధు లకు నెల రోజులకు సరిపడా బిస్కెట్ ప్యాకెట్స్ వితరణ చేశారు. ఆశ్రమ నిర్వా హకురాలు వసంతమ్మ, లయన్స్ క్లబ్ కార్య దర్శి జగన్నాథం, సభ్యులు బెల్లం కొండ సురేష్, లక్ష్మి, రామారావు పాల్గొన్నారు.


మండల సమగ్రాభివృద్ధే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

భాకరాపేట: మండలాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్క ర్‌రెడ్డి లక్ష్యమని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ యుగంధర్‌రెడ్డి అన్నారు. గురువారం మం డల సర్వసభ్య సమావేశం స్థానిక స్త్రీశక్తి భవనంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ రూ.35 కోట్లతో తుడా నిధులతో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలి పారు. జెడ్పీటీసీ స్వరూప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, సునీత, ఎంపీడీఓ దేవేంద్ర బాబు, తహసీల్దార్ హనుమాన్‌నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

16 నుంచి ఐఎఫ్‌టీయూ మహాసభలు



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నేతలు

తిరుపతి కల్చరల్: తిరుపతిలో ఈనెల 16 నుం చి 18 వరకు ఐఎఫ్‌టీయూ ఏడవ అఖిల భారత మహాసభలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.హరికృష్ణ తెలిపారు. గురు వారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో సంఘ నేతలతో కలిసి ఆయన మహాసభల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.

కళా ప్రదర్శనలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: వంశీ కళాక్షేత్రం కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో మే 11,12,13 తేదీల్లో నిర్వహించే తెలుగు తల్లి ఆరాధనోత్సవాల్లో భాగంగా కళా ప్రదర్శనలకు కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సొసైటీ వ్యవ స్థాపక అధ్యక్షుడు జీఎల్‌కుమార్ ఒక ప్రకట నలో తెలిపారు. పాల్గొనదలచిన వారు ఈనెల 25వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 7893063900, 9966065961 నంబర్లను సంప్రదించవచ్చని కోరారు.

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి



27వ డివిజన్‌లో మేయర్ డాక్టర్ శిరీష



తిరుపతి 36వ డివిజన్‌లో డిప్యూటి మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

- మేయర్ శిరీష
- రాష్ట్ర పండుగగా గంగజాతరను ప్రకటించడం శుభపరిణామం
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్

తిరుపతి తుడా: కులం, మతం, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని నగర మేయర్ డాక్టర్ ఆర్.శిరీష పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా గురువారం 27వ డివిజన్‌లోని పలు కాలనీలలో ఆమె పర్యటించారు. సంక్షేమ పథకాల లబ్ధిపై ఆరా తీశారు. ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు కూడగట్టి జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను వారి ఇళ్లకు అంటించారు. మేయర్ శిరీష మాట్లాడుతూ ఇచ్చిన మాట కోసం జగనన్న నవరత్న పాలనను అందించేందుకు అడ్డంకులను అధిగమించి సంక్షేమ పాలనను అందిస్తున్నారన్నారు. మన మంచి కోసం తపిస్తున్న జగనన్నకు అపూర్వ ఆదరణ లభి స్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు చింతా భరణీయా దవ్, తులసీయాదవ్, చింతారమేష్, వెంకటముని, గీతాయాదవ్, చిరంజీవి, పురుషోత్తం, కన్వీనర్లు, గృ హసారథులు పాల్గొన్నారు.

రాష్ట్ర పండుగగా గంగజాతర... అభినయ్‌రెడ్డి

తిరుపతి గంగజాతరను రాష్ట్ర పండుగగా నిర్ణయిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిం చడం శుభపరిణామమని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా గురువారం 36వ డివిజన్‌లో ఇంటింటా పర్యటించారు. ప్రతి ఇంటికి మంచి చేకూ రుస్తున్న జగనన్నకు అండగా నిలబడాలని ప్రజల



ప్రజామద్దతు అభిప్రాయాలను సేకరిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

మద్దతును కోరారు. అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి గంగమ్మ ఆలయానికి వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉందన్నారు. దేశంలోనే తొలిజాతర తిరుపతి గంగ జాతర కావడం విశేషమన్నారు. సాక్ష్యాత్తు శ్రీవారికి చెల్లెలైన తిరుపతి శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ చరిత్రను ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ముఖ్య మంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లార న్నారు. ఈ క్రమంలోనే తిరుపతి గంగజాతరను ఇకపై రాష్ట్ర పండుగగా జరుపుకునేలా ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని కొనియాడారు. ఇది నగర ప్రజల విజయంగా ఆయన అభివర్ణించారు. నాటి సం ప్రదాయానికి అనుగుణంగా తిరుపతి గంగమ్మను దర్శించి ఆపై తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డే అన్నారు. ఈ సారి గంగజాతరను కనీవిని ఎరుగనిరీతిలో నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జగనన్నే మా భవిష్యత్తు ఇంటింటా కార్యక్రమంలో ప్రజల నుంచి అపూర్వ మద్దతు లభిస్తోందన్నారు. అభివృద్ధిని కొన సాగించేందుకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరి నట్లు చెప్పారు. కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, రుయా అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ బండ్ల చం



కరపత్రాలు అందజేస్తున్న నేతలు

ద్రశేఖర్‌రాయల్, పార్టీ నేతలు ఎస్వీ సురేష్, ఖాదర్ బాష, నైనారు మదుబాల, మద్దాలి శేఖర్, సులేమాన్, శ్రీధర్, శేఖర్ పాల్గొన్నారు.

ఒడ్డుకాలువ, కేకేవీపురంలో

రామచంద్రాపురం: కుప్పంబాదూరు పంచాయతీ ఒడ్డుకాలువ, కేకేవీపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వ హించారు. వారు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అంటించారు. కుప్పంబాదూరు కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సెంథిల్‌కుమార్, నేతలు నాతమునిరెడ్డి, మోహన్, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు

భాకరాపేట: జగనన్నే మా భవిష్యత్తు అని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం వీఆర్ అగ్రహా రంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని చేప ట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరును తెలు సుకున్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్క ర్లును ఇంటింటికి అంటించారు. ఎంపీపీ శివలక్ష్మి, సర్పంచ్ రమణారెడ్డి, పార్టీ శ్రేణులు నిరంజన్‌రెడ్డి, మండల కన్వీనర్ నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి అండగా ఉంటాం



నేతలతో చర్చిస్తున్న మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్, ముద్రనారాయణ

- మేయర్ శిరీష, కమిషనర్ హరిత
- హామీలతో సమ్మె విరమించిన పారిశుధ్య కార్మికులు

తిరుపతి తుడా: పారిశుధ్య సిబ్బందికి అన్ని విధాలుగా అండగా ఉంటామని నగర మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. తమ సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ పారిశుధ్య కార్మికులు విధు లకు బహిష్కరిస్తూ సమ్మె నిర్వహించారు. ఈ నేప థ్యంలో గురువారం యూనియన్ నాయకులతో మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్, ముద్రనారాయణ చర్చలు జరిపారు. వారి సమస్యల పరిష్కారానికి కృషిచే స్తామని హామీ ఇవ్వడంతో యూనియన్ నాయకులు తులసేంద్ర సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. మేయర్ శిరీష మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికు లకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తిరుపతికి దక్కిన స్వచ్ఛ ప్రతిష్ట వెనుక కార్మికుల కష్టాన్ని తాము గుర్తించామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పారి శుద్ధ కార్మికుల వేతనాన్ని రూ.18వేలకు పెంచారని, ఆపై రూ. 21 వేలకు పెంచిన ఘనత తమ ప్రభుత్వా నిదే అని అన్నారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫాం, గ్లౌజులు, జాకెట్లు, బూట్లు వెంటనే మంజూరు చేయించేందుకు కృషిచేస్తానని చెప్పారు. 30 మంది డ్రైవర్ల వేతనా లను వెంటనే చెల్లించేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభి నయ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ఇళ్ల స్థలాల కోసం తూకివాకంలో మరొకసారి సర్వే నిర్వ హించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్, ముద్రనారాయణలకు యూని యన్ నాయకులు తులసేంద్ర, మదన్‌మోహన్ రెడ్డి, దొరస్వామి కృతజ్ఞతలు తెలుపుతూ సమ్మెను విరమి స్తున్నట్లు ప్రకటించారు. అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరిం టెండెంట్ ఇంజినీర్‌మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, రెవెన్యూ అధికారి కె.ఎల్.వర్మ, డీఈఈ విజయకుమార్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు చెం చయ్య, సుమతి పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

తిరుపతి తుడా: తిరుపతి అర్బన్ పరిధిలోని అర్హులైన వారికి ఐదు లేఔట్లలో కేటాయించిన జగనన్న కాల నీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.హరిత అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం హౌసింగ్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు నత్తనడ కన సాగుతుండడంపై కమిషనర్ అధికారుల వివరణ కోరారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆ స్థాయిలో ఇళ్ల నిర్మాణాలు పురోగతి కనిపించడంలేదని గుర్తించినట్టు చెప్పారు. ఇకపై అభివృద్ధితో పాటు జగ నన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈదిశగా ఇంజినీర్లు, హౌసిం గ్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించినట్టు చెప్పారు. ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూప రింటెండెంట్ ఇంజినీర్ మోహన్, హౌసింగ్ పీడీ వెం కటేశ్వరరావు, మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెం కట్రామిరెడ్డి, డీఈఈలు విజయకుమార్ రెడ్డి, దేవిక, రవీంద్రరెడ్డి, సంజీవ్‌కుమార్, మహేష్, గోమతి, హౌసింగ్ అధికారులు మోహన్‌రావు, శ్రీనివాసులు,



సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ హరిత

అమ్నెటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి రాయితీ పొందండి

ఈనెల 30వ తేదీలోపు ఆస్తి పన్నులు చెల్లించి ఐదు శాతం రాయితీని పొందాలని తిరుపతి మున్సిపల కార్పొరేషన్ కమిషనర్ హరిత కోరారు. కార్యాలయం లోని తన చాంబర్‌లో గురువారం పన్ను వసూళ్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ కేఎల్ వర్మ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు మధుసూద న్‌రెడ్డి, సూరిబాబు, రాజశేఖర్, ప్రకాష్, నవీన్‌కుమార్, జ్యోతిరెడ్డి, శంకరయ్య, రామ్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాసు లురెడ్డి పాల్గొన్నారు.

సరసమైన ధరలకే నిత్యావసర సరుకులు

చంద్రగిరి: రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న మహిళా మార్టులలో సరసమైన ధరలకే నిత్యావసర సరుకులను విక్రయిస్తున్నామని డీఆర్‌డీఏ పీడీ జ్యోతి అన్నారు. గతేడాది డిసెంబర్‌లో చంద్రగిరి ఆర్‌ఎఫ్ రోడ్డులో ప్రారంభించిన మహిళా మార్టు ప్రజల ఆదరాభిమానాలతో ముందుకు సాగుతోం ది. ఈ క్రమంలో మహిళా మార్టులో సరుకులు కొనుగోలు చేసే వినియోగదారులకు ప్రభుత్వం బ్యాగులను ఉచితంగా పంపిణీ చేయడానికి సంక ల్పించింది. ఇందులో భాగంగా గురువారం పీడీ జ్యోతి హాజరై వినియోగదారుల బ్యాగులను ఆవి



బ్యాగులను ఆవిష్కరిస్తున్న పీడీ జ్యోతి

ష్కరించారు. అనంతరం వినియోగదారులకు ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీపీఎం వనజాక్షి, ఏపీఎం సరిత పాల్గొన్నారు.

రుష్ ఆరోగ్యశ్రీ సేవలు భేష్



రుష్ ఆస్పత్రిలో రాష్ట్రస్థాయి తనిఖీ బృందం

తిరుపతి తుడా: తిరుపతి రుష్ ఆస్పత్రిలో డాక్టర్ వైఎ స్సార్ ఆరోగ్యశ్రీ సేవలు మెరుగ్గా అందుతు న్నాయని ఈఓ–ఈహెచ్ఎస్, మెడికల్ ఆడిట్ డాక్టర్ టీఎస్‌మూర్తి, ఆరోగ్యశ్రీ విజిలెన్స్ అధికారి పి.నరసింహారావు అన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో గురువారం విజయవాడ నుంచి వచ్చిన విచారణ బృందం తనిఖీలను నిర్వహించింది. ఈక్రమంలో రుష్‌లో ఆరోగ్యశ్రీ అందుతున్న సేవ లపై క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ క్రమంలో ఆస్ప త్రిలో ఉన్నత శ్రేణి వైద్య సేవలు అందుతుండడం



డీబీఆర్‌లో తనిఖీ బృందం

తో ఆస్పత్రికి క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, కేన శివకుమార్ పాల్గొన్నారు.

డీబీఆర్‌లో ఆరోగ్యశ్రీ సేవలు ప్రశంసనీయం

తిరుపతి తుడా: డీబీఆర్ అండ్ ఎస్కే ఆస్పత్రిలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు అత్యుత్తమంగా అందుతున్నాయని ఈఓ –ఈ హెచ్ ఎస్ ఆడిటర్ డాక్టర్ టీఎస్. మూర్తి, ఆరోగ్యశ్రీ విజిలెన్స్ అధికారి పి. నరసింహరావు పేర్కొన్నారు. తిరుపతిలోని డీబీ ఆర్ అండ్ ఎస్కే ఆసుపత్రిలో విజయవాడ నుంచి వచ్చిన తనిఖీ బృందం గురువారం తనిఖీలు నిర్వ హించారు. ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, మేనేజర్ శివకుమార్ పాల్గొన్నారు.

ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ సమావేశం

తిరుపతి తుడా: తిరుపతి రుయా ఆస్పత్రిలో ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ సమావేశం గురువారం నిర్వహిం చారు. రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగమునీంద్రుడు అధ్యక్షతన కమిటీ సభ్యులపై వివి ధ విభాగాల అధిపతులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొ న్నారు. రుయా హాస్పిటల్‌లోని వివిధ విభాగాలు, ఆ స్పత్రిలో ఇన్ఫెక్షన్ సోకే విషయాలపై కమిటీ చర్చిం చింది. ఇన్ఫెక్షన్ సోకకుండా తీసుకుంటున్న చర్యల పై సమీక్షించారు. సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ లక్ష్మానా యక్, అసిస్టెంట్ ఆర్ఎంఓ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డాక్టర్ యాదవేందర్ రెడ్డి, డాక్టర్ తులసీరామ్, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ సత్యనారాయణ మూర్తి,



సమీక్షలో మాట్లాడుతున్న నాగమునీంద్రుడు

మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజారాం, డాక్టర్ ఎస్ యామిని, ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్, నర్సింగ్ సూపరిటెండెంట్ అరుణ, హెడ్ నర్స్ మనో తెరిస్సోవా, హెడ్ నర్స్ భువనేశ్వరి, ఏపీ ఎంఎస్ఐ డీసీ ఏఈ రమణమూర్తి, శానిటేషన్ విభాగం మేనే జర్ రాజేష్, రుయా అడ్మిన్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రుయాలో ముగిసిన విచారణ

తిరుపతి రుయా ఆస్పత్రిలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఆసరా డబ్బుల దోపిడీపై మూడు రోజులపాటు కొన సాగిన విచారణ గురువారంతో ముగిసింది. విజ యవాడలోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆదేశాల మేరకు విచా రణ బృందంలోని ఆరుగురు సభ్యులు సుదీర్ఘంగా రుయాలో తనిఖీలు నిర్వహించారు. రుయా సూపరిం టెండెంట్ డాక్టర్ నాగమునీంద్రుడుతో పాటు వివిధ విభాగాధిపతులు, వైద్య సిబ్బందిని విచారించారు. సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

అధికారులకు బిగియనున్న ఉచ్చు

ఆరోగ్యశ్రీ ఆసరా డబ్బుల అక్రమాలపై విచారణలో ఈవో–ఈహెచ్ఎస్ ఆడిటర్ టీఎస్ మూర్తి ఆరోగ్యశ్రీ విజిలెన్స్ అధికారి నరసింహారావు, డాక్టర్ సునీత పాల్గొన్నారు. సూపరింటెండెంట్‌తో పాటు మెట్‌కోగా నాగమునీంద్రుడు ఉండడాన్ని విచారణ బృందం గుర్తించింది. రుయాకు ఎలాంటి సంబంధం లేని వ్యక్తులతో ఏడాదిన్నరగా ఆరోగ్యశ్రీ విభాగంలో పనులు చేయించడంపై గట్టిగా నిలదీసినట్లు సమాచా రం. ఈ క్రమంలో గత సూపరింటెండెంట్, ప్రస్తుత సూపరింటెండెంట్, వివిధ విభాగాధిపతుల నిర్ల క్ష్యాన్ని గుర్తించారని, ఈ క్రమంలో సంబంధిత అధికా రులకు ఉచ్చు బిగిసే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

కారు టైరు పేలి.. విధ్వంసం

– విరిగిన విద్యుత్ స్తంభాలు

తిరుపతి రూరల్: ఢాం.. అంటూ పేలిన టైరు... అదు పుతప్పి దూసుకెళ్లిన కారు.. విద్యుత్ స్తంభాలను ఢీకొంటూ.. ద్విచక్రవాహనాలను ధ్వంసం చేస్తూ కొద్ది సేపు పెను విధ్వంసమే సృష్టించింది. అయితే దేవుడి దయవల్ల ఇటు కారులో ఉన్న భక్తులకు కానీ, రోడ్డుపై వెళ్తున్న స్థానికులకు కానీ ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. కర్ణా టకకు చెందిన వెంకన్న భక్తులు రెండు రోజుల క్రితం స్వామివారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. స్వామివారి దర్శనం అనంతరం గురువారం మధ్యాహ్నం స్వగ్రామానికి కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. పెరుమాళ్లపల్లి సమీ పంలో



అదుపుతప్పిన కారు, దెబ్బతిన్న విద్యుత్‌స్తంభాలు, ద్విచక్ర వాహనాలు

కారు టైరు పేలిపోయింది. దీంతో కారు అదుపుత ప్పిరెండు విద్యుత్ స్తంభాలను, రెండు బైక్‌లను ఢీకొని ఆగిపోయింది. ఎవరికీ గాయాలు కాలేదు. విద్యుత్ పోల్స్ విరిగిపోవడంతో పెరుమాళ్లపల్లి పంచాయతీతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో మూడు గంటలకుపైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం



ప్రిన్సిపల్ సుకుమార్‌ను సత్కరిస్తున్న విద్యార్థులు

చంద్రగిరి: ఐతేపల్లిలోని పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వ హించారు. ముందుగా ప్రిన్సిపల్ డాక్టర్ సుకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యా సంవత్సరంలో అత్యున్నత ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. విద్యార్థులు ప్రిన్సిపల్ డాక్టర్ సుకు మార్‌ను సత్కరించి గురుభక్తిని చాటుకు న్నారు. హెచ్ఓడీలు నాగేంద్ర, భక్తవత్సలం పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

పాకాల: ప్రతిరైతు తమ పొలాలకు భూసార పరీక్ష చేయించుకోవాలని తిరుపతి వ్యవ సాయ సంచాలకులు మనోహర్‌బాబు తెలి పారు. గురువారం భూసార పరీక్ష వారోత్స వాల సందర్భంగా పంటపల్లి రైతు భరోసా కేంద్రంలో ఆర్బీకే అసిస్టెంట్లకు భూసార పరీ క్షలు, మట్టి నమూనాల సేకరణపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి అర్బన్ ఏఓ ప్రపూర్ణ, పాకాల ఏఓ పుష్పావతి, ఏఐఓ అమీర్ పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన కల్పించాలి

–ఎన్‌హెచ్‌ఆర్ఎస్‌జేసీ నియామకాలు



అరుణ



గణేష్



మణి

తిరుపతి అర్బన్: మానవహక్కుల తోపాటు ప్రజలకు ప్రయో జనం చేకూర్చే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ జి.చిట్టిబాబు పేర్కొన్నారు. సంస్థ జాతీయ అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు డాక్టర్ మెహతాబ్ రాయ్ ఉత్తర్వులు మేరకు గురువారం పలువురు నియామకాలు చేపట్టి నట్లు వెల్లడించారు. తిరుపతి సుభాష్‌నగర్‌లోని తమ కార్యాల యంలో సంస్థ రాష్ట్ర వైస్ చైర్‌పర్సన్‌గా కె.అరుణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.గణేష్, రాష్ట్ర కార్యదర్శిగా ఎం.మణిని నియమించి నట్లు చెప్పారు. కొడవలూరు డివిజన్ ఉపాధ్యక్షుడుగా పి.సయ్యద్ మాలిక్ బాషాకు నియమించినట్లు వివరించారు. ఆ మేరకు వారికి నియామక పత్రాలను అందజేశారు.

బీపీ మండల్‌కు నివాళి

తిరుపతి కల్చరల్: సామాజిక న్యాయం పాటించి దేశ భవిష్యత్తు రాజకీయాలకు పునాదులు వేసిన బిహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీపీ మండల్‌కు టీటీడీ బీసీ సంక్షేమ సంఘం నేతలు గురువారం అన్నమయ్య మార్గం సర్కిల్లో ఉన్న బీపీ మండల్ విగ్రహానికి నివాళులర్పించారు. నేతలు వి.రామచంద్ర యాదవ్, పి.రవీం ద్రబాబు, జి.రాజ్‌కుమార్, యువరాజు, బాలకృష్ణ, హేమకుమార్, ఎం.సాయికు మార్ పాల్గొన్నారు.

23మందికి జరిమానా

తిరుపతి లీగల్: తిరుమలలో మద్యం తాగి వాహనాలు నడపడం, ట్రాఫిక్ అంతరాయం కలిగించడం వంటి నేరాలకు పాల్పడ్డ 23మందికి రూ.13,600జరిమానా విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పల్లపోలు కోటేశ్వరరావు గురు వారం తిరుమల క్యాంప్ కోర్టులో తీర్పు చెప్పారు.

నూతన కార్యవర్గం ఎంపిక



ఎన్నికైన న్యాయవాది గుమస్తాల కార్యవర్గ సభ్యులు

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాది గుమస్తాల నూతన కార్యవర్గం సభ్యుల ఎంపిక గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు న్యాయవాది గుమస్తాలు తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలోని న్యాయవాదుల గుమస్తాల హాలులో సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో అధ్యక్షు డిగా బి.త్యాగరాజుల నాయుడు, ఉపాధ్యక్షుడిగా ఎస్.కా టయ్య, కార్యదర్శిగా వై.బాలాజీ కుమార్, జాయింట్ సెక్రటరీగా నైనారు గోపి, కోశాధికారిగా కె.నాగరాజును ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. వీరు రెండేళ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగనున్నారు.

అమ్మవారి సేవలో ప్రముఖులు



ఆలయం వెలుపల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్బారెడ్డి



బలగం చిత్ర దర్శకుడు వేణు, రచ్చరవి

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని గురువారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్బారెడ్డి కుటుంబ సమేతం గా అమ్మవారిని దర్శించుకు న్నారు. ఆలయ సూపరింటెం డెంట్ శేషగిరి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే అమ్మవారిని బలగం చిత్ర దర్శకుడు వేణు, నటుడు రచ్చరవి దర్శించు కున్నారు.